# రమ్యభారతి

సాహిత్య త్రైమాస పత్రిక

వెల రు.10/-

నవంబరు 2016-
జనవరి 2017





విహారి గారికి
సాహితీ షష్టిపూర్తి
శుభాకాంక్షలు

# రమ్యభారతి

సాహిత్య త్రైమాసపత్రిక

సంవత్సర చందా : రూ.40/- | జీవిత చందా. రూ.1000/-

సంపాదకుడు :
**చలపాక ప్రకాష్**

**గౌరవ సంపాదకులు :**
**సోమేపల్లి వెంకట సుబ్బయ్య**

**గౌరవ సలహాదారులు:**
**వేముల హజరత్తయ్యగుప్త**

సంపుటి: 13 సంచిక: 4
నవంబర్ 2016 - జనవరి 2017



రచనలు పంపవలసిన చిరునామా :
సంపాదకుడు, 'రమ్యభారతి' సాహిత్య త్రైమాసపత్రిక,
పి.బి.నెం.5, 11-57/1-32 రెండవ అంతస్తు, జె.ఆర్. కాంప్లెక్స్, రజక వీధి,
విజయవాడ-520 001. ఫోన్ : 92474 75975
Email: ramyabharati_quarterly@yahoo.co.in


## విషయసూచిక...


కొత్త సంవత్సరపు తీర్మానాలు ................ వై.కె.మూర్తి............................................4
నానీలు , కవిత ........................................................................................6
డా॥ పాపినేని శివశంకర్ కథలు (ప్రత్యేక వ్యాసం).......పాలపర్తి జ్యోతిష్మతి.............................7
సభలు- పుస్తకావిష్కరణలు ........................................................................10
కార్డు కథలు ..........................................................................................11
నానీలు ..................................................................................................12
సమీక్ష ...........................................(శీర్షిక)..................................................13
కొత్త ఆవిష్కరణలు ............................ (శీర్షిక) ................................................17
కాగితం (కవిత) .................. పెళ్ళకూరు జయప్రద సోమిరెడ్డి ..................................18
నాన్న కోసం (కథ) ................బొందల నాగేశ్వరరావు .........................................19
సమీక్ష, సాహిత్య వార్తలు ..........................................................................21
జ్ఞాపకాలే ఊపిరిగా... (ప్రత్యేక సమీక్ష) ...........................................................22
ఈ దీపం ఏ రూపానిది? (కవిత) ..... డా॥ బీరం సుందరరావు ....................................23
అభిరుచి ....................................... (శీర్షిక) ................................................24
ఆత్మ హితువు (కవిత) ................. యల్. రాజాగణేష్ ...........................................25
సభలు-సమావేశాలు .................................................................................26
పోస్ట్‌కార్డు కథలు ....................................................................................27
సభలు- సత్కారాలు ...................................................................................28
నేను సైతం ................................... (శీర్షిక) ................................................29
అద్దేపల్లి రామ్మోహనుడా... (కవిత).......... వేముల తిరుపతిరెడ్డి ..................................30
లేఖా భారతి..........................(శీర్షిక) ......................................................31
మల్లికా.. చంపక ....(కవిత) ............ డా॥ అవంత్స సోమసుందర్ ..............................32
పూర్ణిమత్వ కవిత్వం 'చంద్రవర్షం'........... అవధానుల మణిబాబు ..................................33
జీవించే రచయితగా మరణించాలి - విహారి .....................................................35
విజయవాడలో రసవత్తరంగా జరిగిన విహారి షష్టిపూర్తి సదస్సు ..................................37


ముఖచిత్రం: **సంక్రాంతి సంబరాలు**

అలంకరణ: కలిమిశ్రీ

# కొత్త సంవత్సరపు తీర్మానాలు

- వై.కె.మూర్తి



కొత్త సంత్సరం వచ్చేసింది. ఈ సమయంలో మనం కొన్ని తీర్మానాలను అమలుచేయాలనుకుంటాం. తప్పక ఇలాంటి నిర్ణయాలను తీసుకోవాలి. అలా చేయని పక్షంలో మనం ఇంతకు ముందు ఉన్నదాని కంటే బాగా జీవించలేము. మన నిర్ణయాలు, తీర్మానాలు పాటించదగ్గవైతే వాటిని తప్పక పాటించేందుకు ప్రయత్నించాలి. ఈ నిర్ణయాలను, తీర్మానాలను కష్టపడి సాధించాలి.

మన ఋషులు, మన పుణ్యపురుషులు, మన రచయితలు, మన దార్శనికులు అందరూ తమ చూపుడు వేలును మనవైపు చూపిస్తూ 'ఈ ప్రపంచాన్ని నీవు బాగుచేయగలవని' చెబుతున్నారు. కానీ ఈ ప్రపంచాన్ని బాగుచేయాలన్న వైపు దృష్టిని సారించకుండా ఉదాసీనతాభావంతో 'నేనా? నేనేం చేయగలను? నేను ఒక చిన్న మనిషిని, యంత్రంలోని చిన్నభాగంలాంటి వాడిని' అని అంటుంటాము. ఇసుక రేణువును చూడండి. ఇది ఆకారంలో చాలా చిన్నది. కానీ ఈ ఇసుక రేణువుల కలయిక వల్లే సముద్ర తీరం ఏర్పడింది. ఒక నీటి బిందువును చూడండి. ఇది కూడా చాలా చిన్నదే. కానీ ఈ బిందువులన్నీ కలిసినప్పుడే సింధువు ఏర్పడును. విత్తనాన్ని చూడండి. ఇది చాలా స్వల్పమైనది. కానీ ఈ విత్తనమే పెరిగి పెద్దదై సింధూర వృక్షంగా మారుతుంది.

సహనం, పట్టుదలలు విజయానికి గీటురాళ్ళు. మీరు ఎలాంటి మంచి నిర్ణయం తీసుకున్నా దాన్ని పట్టుదలతో సాదించండి. వజ్రం అన్నది బొగ్గు. చాలా కాలం అది బొగ్గుగా వుండి వజ్రంగా మారుతుంది. చీకటిని తూలనాడడం కంటే ఒక చిన్ని దీపాన్ని వెలిగించడమే మంచిదన్నది పాటించ దగ్గ ఆదర్శం.

మీరు గృహిణిగాని, విజ్ఞాన శాస్త్రజ్ఞులు గానీ, బస్సు డ్రైవర్‌గానీ, విద్యార్థిగానీ, వ్యవసాయి

**వార్త: నవంబర్ 6న విజయవాడలో 'సాహిత్య అకాదెమి, కృష్ణా విశ్వవిద్యాలయం, కృష్ణాజిల్లా రచయితల సంఘం' సంయుక్త ఆధ్వర్యంలో 'ఆంధ్రపత్రిక సాహిత్య సేవ' సదస్సు జరిగింది.**






గానీ, స్క్రిప్ట్ రచయితగానీ, ఎవరైనా కానివ్వండి. ఈ ప్రపంచాన్ని స్వర్గం అంచులవరకు కొంతైనా నెట్టగలరు. మీరు ఎంత లాభాన్ని పొందారన్నది కాదు, మీరు ఎంత ఇచ్చారన్నదే ముఖ్యం.

మనలో ప్రతిఒక్కరం చీమను చూచే ఉంటాము. అది చాలా చిన్న ప్రాణే. ఐనా, దాని శారీరక బలం, సామర్థ్యం ముందు అన్ని ప్రాణులూ బలాదూరే అని చెప్పాలి. ఒక చిన్న చీమ ఇంత చేయగలిగినప్పుడు ఎంత ఎత్తుకు మనిషి ఎదగగలడో, ఎంత లోతుగా అతడు ఆలోచించగలడో ఊహించడమే కష్టం. ఒక చిన్న అణువు సహాయంతో అతడు ఈ ప్రపంచాన్ని నిర్మించగలడు. అదే అణువు సహాయంతో అతడు ఈ ప్రపంచాన్ని సర్వనాశనం చెయ్యగలడు. తమ పట్టుదల కారణంగా గొప్ప అన్వేషకులు కొత్త విషయాలను కనుగొని చాలామంది ప్రాణాలను కాపాడారు. ఈ మాట మన తీర్మానాలకు కూడా వర్తిస్తుంది. మనం సరైన మార్గంలో ప్రయాణం చేస్తూ పట్టుదలతో నిజాన్ని అన్వేషించాలి. ఇది అంత సులభమైనది కాదు. అయినా ఇది మనకు లాభసాటిగా ఉంటుంది. ఈ కొత్త సంవత్సరంలో పట్టుదలతో ముందుకు నడుస్తామని తీర్మానించుకుందాం. సహనశక్తి గలవాడే విజయాన్ని సాధించగలడు.❁



అక్టోబర్ 2న హైదరాబాద్‌లో 17వ తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక రంగస్థల పురస్కారం రావి కొండలరావుకు, ఇటీవల కాలం చేసిన తంగిరాల సత్యజ్ఞాన ప్రసూనాంబ ప్రథమ అవార్డును టి.అపర్ణకు అందజేస్తున్న తెలకపల్లి రవి, డా॥ పోతుకూచి సాంబశివరావు, భూపతి వెంకటేశ్వర్లు, కె.వి.ఎన్.ఎల్.ప్రసన్న, తంగిరాల చక్రవర్తి తదితరులు.

**వార్త: నవంబర్ 6న విజయవాడలో సాంస్కృతీ సమాఖ్య ఆధ్వర్యంలో 'అద్దేపల్లి రామమోహనరావు కవితా సృజన' పురస్కారాల సభ జరిగింది.**




ఎదలోంచి ఎదకు
మమత ప్రవహిస్తే- కరచాలనం
లేదూ
కొయ్యల రాపిడీ!

❀ ❀ ❀

సంతానానికి సోకింది
కృతఘ్నత తెగులు
దేశంనిండా
వృద్ధాశ్రమాలు!

❀ ❀ ❀

ఇంట్లో బియ్యం సంగతి
ఆలోచించనీదు
కరతాళ ధ్వని కిక్కు
సామాన్యం కాదు

❀ ❀ ❀

ఓటేసి నప్పటి
వేలిమీది చుక్క
పౌరునిగా కర్తవ్యం
నిర్వర్తించిన లెక్క!

❀ ❀ ❀

మనిషిని మనిషిగా
నిలిపేది
విజయాలు కాదు
దయాంతరంగమే!

**- సిహెచ్.వి.బృందావనరావు**

9963399189

## కవిత: కనురెప్పలు

తొలి సంధ్య నుండి
మలి సంధ్య వరకు
అలసి సొలసిన మనసుకు
కనురెప్పలు చేయూతనివ్వాలి!

కనుపాపలో గుండెను చిదిమే
కల్లోల దృశ్యాల నృత్య విన్యాసాలు
కకావికలం చేస్తున్నప్పుడు
కళ్ళకు సఖ్యతయేది?

గుండె గాయాలు పునరావృతమౌతున్నప్పుడు
కళ్ళెలా నిశ్చింతగా వుండగలవు
కళ్ళకు కునుకు దూరమయినప్పుడు
మనసుకు శాంతిలేదు కదా
మనసు, హృదయాలకు శాంతి కరువైనపుడు
మనిషెలా నెమ్మదించగలడు?
మనిషికి శాంతి కరువైనప్పుడు
కనురెప్పలెలా కలుసుకుంటాయి
తీయని కలలకు స్వాగతమెలా చెబుతాయి
తీయని అనుభూతులకు తావెక్కడుంది
మనసు స్వచ్ఛమైన మేఘంలా మారితేనే తప్ప
మనిషికి శాంతి వుండదు
కళ్ళు నిండుగా నిద్రించవు

**- గుర్రాల రమణయ్య**

9963921943

వార్త: నవంబర్ 6న విజయవాడలో సాహితీమిత్రులు ఆధ్వర్యంలో పాపినేని శివశంకర్ రచనానుశీలన 'అన్వేషణ' పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది.

వ్యాసం

# మనిషిపట్ల ప్రేమ, ప్రకృతిపట్ల ఆరాధన కలగలిస్తే డా॥ పాపినేని శివశంకర్ కథలు



**– పాలపర్తి జ్యోతిష్మతి**

**9701115600**

పాపినేని శివశంకర్ గారి కథలు ఆయన పుట్టి పెరిగిన నెక్కల్లు, ఆ పరిసర గ్రామాల చుట్టూ అల్లుకుని ఉంటాయి. ఈ కథలు చదువుతుంటూ గుంటూరుజిల్లా మాండలిక భాష, గుంటూరుజిల్లా మాండలిక భాషాపదాలు మనల్ని సున్నితంగా స్పృశిస్తాయి. సందర్భానుసారం జానపద గీతాలు, కవితావాక్యాలు మనల్ని పలకరిస్తాయి. కొన్ని వాక్యాలు మనల్ని ఆలోచనలో పడేస్తాయి.

'చిన్నప్పుడు ఎన్నో రాగాలు తీసిన గొంతుకు నగరంలో స్థిరపడగానే గడిపడింది. బజార్లోనూ, బస్సులోనూ, ఆఫీసులోనూ ఎక్కడ కూనిరాగం తీసినా ఎంత ఆక్వర్డ్‌గా ఉంటుంది?... కానీ నిజానికి పాట ఆక్వర్డ్ కాదు, పాట గొంతు నొక్కే నాగరికతే ఆక్వర్డ్. హాయిగా విప్పారని ఆధునిక జీవితమే ఆక్వర్డ్' అంటారు ఒకచోట.

'మనిషి పుట్టింది మొదలు చచ్చేదాకా క్షణక్షణం శ్రమిస్తున్నా ఎప్పటికప్పుడు తన ఉనికికి సంబంధించిన ప్రశ్న నెదుర్కొనవలసి రావడం సమాజంలోని హింసా స్వభావమే' అంటారింకో చోట.

పాపినేని శంకర్‌గారి కథల్లో ఏముంది అంటే–

మనిషిపట్ల, మనిషితనం పట్ల ప్రేమ ఉంది. ప్రకృతి పట్ల ఆరాధన ఉంది. పశుపక్ష్యాదుల పట్ల వాత్సల్యం ఉంది. పల్లెల్ని ధ్వంసం చేస్తున్న అభివృద్ధిపట్ల తిరస్కారం ఉంది. రైతులను, వ్యవసాయాన్ని శిథిలం చేస్తున్న రాజకీయలపట్ల ఏవగింపు ఉంది. మనిషి జీవితాన్ని సంక్లిష్టం చేస్తున్న నాగరికత పట్ల, నగరీకరణ పట్ల నిరసన ఉంది.

పాపినేని శివశంకర్‌గారి కథల్లో–

పట్నంలో ఉద్యోగం చేసుకుంటూ, పొలం తాలూకు బకాయిపడ్డ రెండేళ్ళ కౌలు వసూలు చేసుకోవాలని పల్లెకి వచ్చి, అక్కడ చితికిపోయిన కౌలుదారుడి ఆర్థిక పరిస్థితి చూసి కలత చెంది, డబ్బు అడగడానికి నోరురాక మిన్నకుండిపోయే సంస్కారవంతమైన మనిషి ఉన్నాడు, అతను వచ్చినపని చెప్పకుండానే గ్రహించి ఎట్లాగో తిప్పలుపడి డబ్బు తీసుకొచ్చి చేతిలో పెట్టే బుచ్చిరామయ్య ఉన్నాడు.

తాను ప్రయాణిస్తున్న కారు రిక్షాని గుద్దేస్తే ఆ రిక్షావాణ్ణి హాస్పిటల్‌కి తీసుకెళ్ళి రాత్రంతా అతనితో ఉండి, తిప్పలుపడి వైద్యం చేయించే రామ్మూర్తి ఉన్నాడు.

మూటలు మోసి సంపాదించి భార్యకి వైద్యం చేయిస్తూ, తాను పస్తుండి భార్యకి అన్నం పెడుతే, ఆమెకి సకల పరిచర్యలూ చేస్తూకూడా మొహంమీద చిరునవ్వు చెరగనివ్వని వెంకటేశ్వర్లు ఉన్నాడు.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా పొరుగూరు పంపించి చదివించలేక కొడుకుని ఐదో తరగతితోటే చదువు మానిపిస్తున్న తోడల్లుడికి నచ్చజెప్పి, తమ ఊరికి తీసుకెళ్ళి తమ కొడుకుతోబాటు

**వార్త: విజయవాడలో నవంబర్ 12న డా॥ పట్టాభి కళా పీఠము 6వ వార్షికోత్సవ వేడుకలు, జాతీయస్థాయి ప్రతిభా పురస్కారాల సభ ఘనంగా జరిగాయి.**

చదివిస్తాననే తిరుపతిరావు ఉన్నాడు.

మామూలు వాన- మబ్బులు కరిగి నీళ్ళుగా కురిసి పంటలు పండించే వానకోసం ఎదురుచూసే తాత, కొడుకు పెద్ద చదువులు చదివి విదేశాల్లో ఉద్యోగం చేసి కురిపించబోయే డాలర్ల వానకోసం ఎదురుచూసే తండ్రి- వీళ్ళిద్దరిలో ఎవరి రక్తం తనలో ప్రవహిస్తోందో తేల్చుకోలేని సందిగ్ధతనుంచి బయటపడి తనలో కురుస్తున్న అనుభూతుల ఆత్మీయతల వానను గుర్తించగలిగిన హరి ఉన్నాడు.

శివశంకర్‌గారి కథల్లో ఉన్నవాళ్లందరూ మంచి వాళ్ళేనా? అంటే అంతా మంచిగా సాగిపోయే కథలు సహజంగా ఉండవు, సమాజానికి దగ్గరగా ఉండవు. చెడ్డవాళ్ళూ ఉంటేనే వాస్తవ పరిస్థితుల కనుగుణంగా ఉంటుందా కథ. మరి ఇక్కడ నేనెందుకు వాళ్ళున్నారు, వీళ్ళున్నారు అంటూ మంచి పాత్రాల గురించే చెప్పానంటే శివశంకర్ గారు కథని ఒక పాజిటివ్ యాటిట్యూట్‌తో రాస్తారు. మంచివాళ్ళ గురించి చెప్పే కథలో అక్కడక్కడ విలన్స్ వస్తుంటారు గానీ దుష్టులు, దుర్మార్గులు వీరవిహారం చేసే కథలు కావు ఇవి. 'ఈ సమాజం పూర్తిగా చెడిపోయింది. దీన్నెవరూ బాగుచెయ్యలేరు' అన్న నిరాశ, నిస్పృహ శివశంకర్‌గారి కథల్లో కనిపించవు. మనుషుల్లో మంచితనం ఇంకా మిగిలే ఉంది. అది సమాజంలో మార్పు తీసుకువస్తుంది అన్న ఆశావహ దృక్పథంతో సాగుతాయి శివశంకర్‌గారి కథలు.

ఒక్క మెతుకు పట్టుకుని చూసి అన్నం ఉడికిందో లేదో తెలుసుకో గలిగినట్టే శివశంకర్‌గారి కథల్లోని గొప్పతనాన్ని తెలుసుకోడానికి ఒకే ఒక్క కథని విశ్లేషించుకుందాం.

సముద్రమంత విశాలమైనది, లోతైనది 'సముద్రం' కథ.

సాధారణంగా కథలని ఉత్తమపురుషలో గాని, ప్రథమపురుషలో గాని రాస్తారు. దానికి భిన్నంగా శివశంకర్‌గారు 'సముద్రం' కథను మధ్యమపురుషలో రాశారు. ఇదొక ప్రయోగమైతే, కథను- పుస్తకమాలి, వృత్తిలో మనిషి, నీలో సగం, వారసత్వం... ఇట్లా కొన్ని విభాగాలుగా చేసి, ప్రతి విభాగంలోని విశేషాల్ని పరీక్షలో ప్రశ్నలకు సమాధానాలు రాసినట్టు 1,2,3... అంటూ క్రమసంఖ్యలతో- కథకుడు, వనమాలి అనే స్నేహితుడికి, అతని గతాన్ని గుర్తుచేయడం మరో కొత్త శిల్పవిన్యాసం.

'సముద్రాన్ని ఎక్కడ పారబొయ్యాలి?' అన్న వాక్యంతో మొదలవుతుందీ కథ. వనమాలి ఒక జ్ఞాన సముద్రం. మృత్యుశయ్య మీద ఉన్న వనమాలి కథకుణ్ణి వేసిన ప్రశ్న అది. వనమాలి లోపలి హోరును చాలా కాలం నుంచి సన్నిహితంగా గమనిస్తున్నప్పటికీ ఆ ప్రశ్నకు సమాధానం కథకుడి దగ్గర లేదు.

ఎన్నో పుస్తకాల్ని అవలీలగా చదివి పారేసిన వనమాలి జీవితమనే పుస్తకాన్ని చదవడంలో, అర్థం చేసుకోవడంలో విఫలమయ్యాడు. పుస్తక పఠనం తప్ప మరో విషయం పట్టించుకోకుండా బ్రతికాడు.

పుస్తకాలు చదవటంలో ఆసక్తి లేకపోయినా వనమాలి పుస్తక పఠనాన్ని, రచనా వ్యాసంగాన్ని ప్రేమించిన భార్య మరణం వనమాలి జీవితంలో ఒక విషాదం. భార్య మరణంతో పిల్లలకి, తనకి మధ్య బంధం తెగిపోయింది అంటాడు వనమాలి.

ఆర్థికంగా ఎత్తుకి ఎదగలేక, కూతురికి గంతకు తగ్గ బొంతలాంటి సంబంధం చేసినందుకు, ఆ కూతురు తండ్రిని 'నిన్నిప్పుడు ద్వేషించలేను, అలాగని ప్రేమించనూలేను' అనడం వనమాలి జీవితంలో మరో విషాదం.

కొడుకు ఖండాలు దాటి వెళ్ళిపోవడం వనమాలి జీవితంలో ఇంకో విషాదం. అమ్మతో

**కవితల పోటీ: ప్రతి ఏడులాగే ఎక్స్‌రే సాహిత్య మాసపత్రిక ఆధ్వర్యంలో జాతీయస్థాయి కవితలపోటీలు నిర్వహిస్తున్నారు. నవంబరు 25 చివరి తేది. వివరాలకు: 0866-2434223**

తనివితీరా మాట్లాడే తీరికలేని కొడుకు గురించి 'ఇవాళ యాహు సామ్రాజ్యంలో వాడొక బంటు' అంటాడు వనమాలి. విదేశాలలో ఉద్యోగం చెయ్యడం గొప్పగా భావించడమే గానీ, 'అక్కడ తన పాత్ర ఒక బంటు మాత్రమే. స్వదేశంలో ఏ ఉద్యోగం చేసుకున్నా మహారాజులా బతకొచ్చు' అన్న ఇంగితం లేనితనాన్ని ఎత్తి చూపిస్తూ విదేశీ వ్యామోహాన్ని వెటకరిస్తారు రచయిత.

ఇవన్నీ ఒక ఎత్తైతే తండ్రి వారసత్వాన్ని సంతానం స్వీకరించలేక పోవటం వనమాలి జీవితంలోని అతి పెద్ద విషాదం. ఈ సందర్భంలో 'వారసత్వమంటే సంపద మాత్రమే కాదు, జ్ఞానం, సంస్కృతి, సంప్రదాయం- ఇవన్నీ' అని కథకుడు అన్నమాటలు ఆణి ముత్యాలు.

ఈ కథలో వనమాలి ఎంత జ్ఞాన సింధువో డా॥ పాపినేని శివశంకర్‌గారు కూడా అంతటి జ్ఞాన సింధువు. అయితే కథలో వనమాలికి ఎదురైన సంకట పరిస్థితి ('సముద్రాన్ని ఎక్కడ పారబొయ్యాలి') శివశంకర్‌గారికి లేదు. అధ్యాపకునిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన శివశంకర్‌గారు తాను సంపాదించిన జ్ఞానాన్ని సార్థకం చేసుకున్నారు. ❁

## సాహిత్య వార్తలు

### పాతూరి మాణిక్యమ్మ స్మారక కవితల పోటీ విజేతలు

స్వర్గీయ పాతూరి మాణిక్యమ్మ గారి పేరుమీద ప్రతి ఏడు ఇస్తున్న రాష్ట్రస్థాయి స్మారక సాహిత్య పురస్కారం ఈ సంవత్సరం కవితల పోటీలో ఎంపిక చేయబడి మూడు ఉత్తమ కవితలకు ఇవ్వడం జరుగుతున్నది. ప్రథమ బహుమతి – బండి సత్యనారాయణ– విశాఖపట్నం, ద్వితీయ బహుమతి– బి.జ్యోత్స్న ఫణిజ- ఢిల్లీ, తృతీయ బహుమతి– సుంకర గోపాలయ్య- రాజుపాళెంలకు లభించాయి.

ఈ పోటీలకు ప్రముఖ కవి, విమర్శకులు శ్రీ ఇంద్రగంటి శ్రీకాంత్‌శర్మ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. విజేతలకు నగదు పురస్కార ప్రదానం నవంబర్ 11 సాయంత్రం నెల్లూరు పురమందిరంలో జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ❁



జులై 23న హైదారాబాద్‌లో జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో డా॥ సి.నారాయణ రెడ్డి 86వ జన్మదినం సందర్భంగా సత్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ ఛైర్మన్ డా॥ ఎ.చక్రపాణి. చిత్రంలో వి.వి.రాఘవరెడ్డి, వినోదబాల, ఆదర్శ్, రామకృష్ణ, విజయబాబు, జి.వెంకటరెడ్డి ఉన్నారు.

**వార్త: బహుగ్రంథకర్త సయ్యద్ నశీర్ అహ్మద్‌కు హైదరాబాద్‌కు చెందిన 'ప్రౌడ్' సంస్థ విశిష్ట సేవా అవార్డును ప్రకటించింది.**



సెప్టెంబర్ 4న మదనపల్లెలో మదనపల్లె రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత టి.ఎస్.ఏ.కృష్ణమూర్తి 16వ రచన 'ఆయుధం' నవల ఆవిష్కరణ దృశ్యం. చిత్రంలో బి.శ్రీనివాసులు, వి.రంగాచార్యులు, కామకోటి ప్రసాదరావు, రచయిత టి.ఎస్. ఏ.కృష్ణమూర్తి, డా॥ మునిగోటి సుందరరామ శర్మ ఉన్నారు.



ఇటీవల చెన్నైలోని మద్రాసు విశ్వవిద్యాలయంలో డా॥ ఎన్.గోపి నానీలకు నలిమెల భాస్కర్ చేసిన తమిళానువాదం "నానీ కవిదైగళ్" గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న తమిళ మహాకవి శిరిపి బాలసుబ్రహ్మణ్యం. చిత్రంలో ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, బాల సుబ్రహ్మణ్యం, డా॥ నలిమెల భాస్కర్, డా॥ ఎన్.గోపి, డా॥ ఒప్పిలా మదివానన్ ఉన్నారు.



ఇటీవల హైదరాబాద్‌లో డా॥ ఎన్.గోపి రచించిన పరిణతవాణి ప్రసంగ పుస్తకం 'ఓ కవి స్వీయకథ'ను ఆవిష్కరిస్తున్న తెలంగాణా జానపద సాహిత్య పరిషత్ అధ్యక్షురాలు డా॥ సి.వసుంధరారెడ్డి. చిత్రంలో తేజ ఆర్ట్స్ అధ్యక్షులు పోరెడ్డి రంగయ్య, ప్రముఖ రచయిత విహారి, డా॥ ఎన్.గోపి, డా॥ పత్తిపాక మోహన్, నేటినిజం సంపాదకులు బైస దేవదాసు, డా॥ కళా వేంకట దీక్షితులు ఉన్నారు.



జూలై 10న గుంటూరులో 'గుంటూరు జిల్లా రచయితల సంఘం' ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీమతి తాటికోల పద్మావతి రచించిన కథా సంపుటి 'అంతర్ముఖం' ఆవిష్కరిస్తున్న ప్రముఖ రచయిత్రి అల్లూరి గౌరిలక్ష్మి. చిత్రంలో సోమేపల్లి వెంకట సుబ్బయ్య, కలిమిశ్రీ, కోసూరి రవికుమార్, జమదగ్ని, డా॥ వి.నాగరాజ్యలక్ష్మి, పాతూరి అన్నపూర్ణ, ఎస్.ఎం.సుభానీ ఉన్నారు.

**కొత్త పుస్తకం: 'కాహళిక' – రచన: డా॥ వూసల రజనీ గంగాధర్, పుటలు:132; వెల: రూ.120/-; ప్రతులకు: డా॥ వూసల రజనీ గంగాధర్, సెల్.నెం.9290680605**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ramyabharathi+November+2016+to+January+2017**

* * *